

అనధికార నిర్మాణాలు కూల్చివేత

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించి నిబంధనలు అతిక్రమించి చేపట్టిన నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని కమిషనర్ వై.ఓ నందన్ హెచ్చరించారు.నిబంధనలను ఉల్లంఘించి అదనంగా అంతస్తులను నిర్మించిన స్థానిక వెంకట రామాపురం, జేమ్స్ గార్డెన్ ప్రాంతంలోని మూడు భవనాలను కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది తొలగించారు. అనధికార నిర్మాణాల తొలగింపుకు గతంలోనే నోటీసులు జారీ చేసి డెమోలిషన్ ఆర్డర్స్ ను యజమానులకు అందజేశామని కమిషనర్ తెలిపారు. భవనాల యజమానులు కొంత గడువు కోరి స్వయంగా అనధికార నిర్మాణాలని తొలగించుకుం టామని ప్రకటించి, నిర్దేశించిన సమయానికి తొలగించకపోవడంతో టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో అదనపు అంతస్తుల నిర్మాణాలు తొలగించే ప్రక్రియను చేపట్టామని కమిషనర్ తెలిపారు. అనధికార కట్టడాలు, అనుమతులు ఆక్రమించిన నిర్మాణాలను ఎట్టి పరిస్థితులను తొలగించి వేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

రంగంలోకి 'ఇండోసోల్ ' దళారులు

రైతులు, ప్రజలను ఒప్పించే ప్రయత్నాలు

ప్రజాశక్తి-కందుకూరు : భూసేకరణకు రైతులను ఒప్పించడానికి ఇండోసోల్ సోలార్ పరిశ్రమ రాజకీయ దళారులను రంగంలోకి దింపింది. ప్రధానంగా అధికార పార్టీకి చెందిన దళాదులు భూసేకరణకు రైతులను అంగీకరింప చేయడానికి సామ,ధాన దండోపాయాలు ప్రయోగిస్తున్నారు. ఉలవపాడు మండలంలోని కరేడులో ఇండోసోల్ సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు నోటిఫికేషన్ జారీచేసిన విషయం తెలిసిందే తమ భూములు ఇచ్చేది లేదంటూ కరేడు రైతులు వివిధ రూపాలలో ఆందోళనలో సాగిస్తున్నారు. ఆందోళన అణగ దొక్కడానికి ఒకవైపు ప్రభుత్వం నిర్బంధ కాండం ప్రయోగిస్తుండగా మరోవైపు ఇండోసోల్ కంపెనీ దళారులను రంగంలోకి దించింది. దళారుల్లో కరేడు గ్రామపంచాయతీలోని వివిధ జనావాసాలకు చెందిన కొందరితోపాటు మండల కేంద్రమైన ఉలవపాడుకు చెందిన మరి కొందరు ఉన్నారు. దళారుల్లో అత్యధికులు తెలుగుదేశం పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలే. దళారులకు ఇండోసోల్ కంపెనీ ఎకరానికి లక్ష ఇస్తామని ఆశ పెట్టినట్లు తెలిసింది. . రైతులను ఎన్ని ఎకరాలు భూమిని ఇవ్వడానికి అంగీకరింప చేస్తే అన్ని లక్షల రూపాయలు కమిషన్ గా ఇస్తామని ఆశ చూపారని సమాచారం. దళారుల్లో కొందరు పెద్ద రైతులు కూడా ఉన్నారని తెలిసింది. . ఈ పెద్ద రైతుల భూమికి ప్రభుత్వం అధికారికంగా భూసేకరణకు ఇచ్చే మొత్తం తోపాటు అదనంగా లోపాయి కారీగా ఎకరానికి నాలుగు నుంచి ఐదు లక్షల రూపాయలు మట్ట చేపడతామని ఇండోసోల్ ఆశ చూపిస్తుందని తెలిసింది. దీంతో దళారులు భూసేకరణకు రైతులను ఒప్పించడంతోపాటు రైతుల మధ్య విభేదాలు రాజేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కొందరు రైతులకు లోపాయి కారిగా అదనపు మొత్తాలు ఇస్తామని కూడా ప్రలోభ పెడుతున్నారు. మరికొందరు రైతులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలిచి మీరు ఎమిచేస్తారంటూ బెదిరిస్తున్నారు. అంతేకాక భూసేకరణకు వ్యతి రేకంగా వ్యవహరిస్తే పోలీసు కేసులు తప్పవని కొందరు రైతులను దళాదులు హెచ్చరి స్తున్నారు. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు దళారులుగా మారడాన్ని ఆ పార్టీ కార్యకర్తల్లో కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇలాంటి సంఘటనే బుధవారం కరేడు బస్టాండ్ సెంటర్లో జరిగింది. తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక ముఖ్య కార్యకర్త దళారి నాయకుల చేష్టలను పదిమంది ముందు పెద్దగా మాట్లాడుతూ వివరించారు. అక్కడే ఉన్న కొందరు అధికార పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తకు సర్దిచెప్పి పక్కకు తీసుకువెళ్లారు. ఇది ఇలా ఉండగా భూసేకరణ పై రైతుల మనోభావాలు తెలుసుకోవడానికి ఇండోసోల్ కంపెనీ తమ సర్వేరులను రంగంలోకి దించింది. నెల రోజులుగా ఇండోసోల్ కంపెనీ సర్వేయర్లు దఫా దఫాలుగా కరేడు గ్రామపంచాయతీలోని వివిధ జనావాసాల్లో తిరుగుతూ ఉన్నారు. కంపెనీ సర్వేయర్లు ఈసారి ప్రధానంగా ఎంత పరిహారం ఇస్తే రైతులు భూసేకరణకు అంగీకరిసారనే అంశంపై దష్టి సాధించారు.

కరేడు గ్రామం

కరేడు ప్రజలకు న్యాయం చేస్తాం..

రైతులు, ప్రజలతో కలెక్టర్ భేటి

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-ఉలవపాడు: కరేడు ప్రాంత ప్రజలు, రైతులు బయపడాల్సిన అవసరం ఏమీ లేదని, అందరినీ సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా న్యాయం జరిగేట్లు చేస్తానని కలెక్టర్ ఒ ఆనంద్ అన్నారు. బుధవారం ఉలవపాడు మండలం, కరేడు రెవెన్యూ పంచాయతీ పరిధిలోని ఉప్పరపాలెం గ్రామస్తులతో ఆయన భేటి అయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణలో భాగంగా కరేడు పంచాయతీ పరిధిలోని కొన్ని గ్రామ రైతులతో మాట్లాడారన్నారు. ప్రభుత్వం తలపెట్టే అభివృద్ధి పనుల భాగంగా కొన్ని గ్రామాలు తరలిపోవడం ఆవశ్యకత ఉందని, దానిని అందరూ ఆహ్వానించాలని పేర్కొన్నారు. కరేడు సచివాలయం ఒకటిలో హైవే రైతులతో మాట్లాడటం వారి అభిప్రాయాలను తెలుసుకున్నామన్నారు. కొంతమేరకు సుముఖత చూపారని మరలా వారితో రెండు మూడు దఫాలుగా మాట్లాడటం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే 80 ఎకరాలకు మొదటి దఫాగా మూడు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని, మరికొందరు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఎకరాకి రూ.20 లక్షలతోపాటు మామిడి, సపోటా, పంటలను బట్టి వాటికి అనుగుణంగా వారికి లబ్ధి చేపడుతుందని పేర్కొన్నారు. ఆయన వెంట కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమల శ్రీ పూజిత, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్, ఉలవపాడు తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ సురేష్, తదితరులున్నారు.

ఉప్పరపాలెం గ్రామస్తులతో కలెక్టర్..

కరేడు పంచాయతీలోని ఉప్పరపాలెం గ్రామస్తులతో కలెక్టర్ ఓ ఆనంద్ ముఖాముఖిగా మాట్లాడారు. గ్రామానికి చెందిన యువత, మహిళలు, పెద్దలు అందరూ కలిసి మూకుమ్మడిగా వారి అభిప్రాయాలను భూసేకరణ విషయంలో వచ్చిన అనుమానాలు ,సమస్యలు రాబోయే కష్టాల గురించి ముందుగా ఆయనతో మాట్లాడారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ ప్రభుత్వం తరఫున అన్ని విధాల రావాల్సినవన్ని మీకు వచ్చేటట్లు చేస్తానని, మీకు నచ్చిన చోటే హైవేపై ఇళ్ల స్థలాలు కల్పించి పక్కా గృహాలు నిర్మించి ఇస్తానని వారికి తెలిపారు.

చుండూరు మృతవీరులకు నివాళి



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న దళిత నాయకులు

ప్రజాశక్తి- కందుకూరు : ఉమ్మడి గుంటూరు జిల్లా చుండూరు గ్రామంలో అగ్రవర్ణ కుట్రపూరితంగా అమరులైన చుండూరు దళిత మృతవీరులకు బుధవారం కందుకూరు అంబేద్కర్ బొమ్మ సెంటర్లో దళిత నాయకుల ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడారు. దాదాపు 30 ఏళ్ల కిందట చుండూరులో 9 మంది దళితులను బరిసెలతో పొడిచి, కత్తులతో నరికి అతి క్రూరంగా హత్య చేసి గోతాము సంచుల్లో ఆ మృతదేమాలను కుక్కి తుంగభద్ర కాలువలో బురదలో తొక్కారన్నారు. ఆ ఘోరకలి కి వ్యతిరేకంగా దళిత మహాసభ, ఇతర ప్రజాసంఘాల నాయకత్వంలో పోరాటం సాగిందన్నారు. ఈ కేసుకు సంబంధించి . చుండూరు లోనే కోర్టుపెట్టినా బాధిత కుటుంబాలకు న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుతం కేసు సర్వోన్నత న్యాయం స్థానంలో ఉందన్నారు. అక్కడ కేసులో కదలిక లేదన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సుప్రీం కోర్టు తక్షణమే విచారణ చేసి దోషులకు మరణ శిక్ష పడేలా చూడాలని కోరుతూ కోవొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాల ఉద్యోగుల అధ్యక్షులు లింగబతిన బ్రహ్మయ్యా , నాయకులు మాజీ కౌన్సిలర్ రేణమల అయ్యన్న ,సామాజిక వేత్త పాలేటి కోటేశ్వరరావు, సీనియర్ దళిత నాయకులు డిసిహెచ్ మాలకొండయ్య ,అడ్వకేట్ మాధవరావు, బుద్దిస్ట్ హరి ప్రసాద్ , ఎఎడి మాజీ అధ్యక్షులు గేరా చిరంజీవి, ఎస్సీ, ఎస్టీ ఉపాద్యా సంఘం అధ్యక్షుడు బత్తుల మాల్యాద్రి, సీనియర్ అడ్వకేట్ పోకూరి కోటయ్య ఉన్నారు.

ఇంత దుర్మాగం ఎక్కడా లేదు..!

ఎంఎల్‌సి 'పర్వతరెడ్డి 'ఆగ్రహం

మాట్లాడుతున్న ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేద విద్యార్థులకు సేవ చేస్తున్నానని చెప్పి, ప్రభుత్వం సొమ్ముతో పార్టీ సేవలు చేయడం ప్రపంచంలో ఎక్కడా ఇంత దుర్మాగం లేదని ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని, రుణాలు టిడిపి నేతలకే ఇస్తున్నారన్నారు.. విఆర్ పాఠశాలలో మంత్రి నారాయణ పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారన్నారు. విఆర్ పాఠశాలలో సిఎస్ఆర్ ఫండ్, మున్సిపల్ నిదులు ఖర్చుచేశారని, అక్కడ స్కూల్లో.. తెలుగుదేశం పార్టీ.. నేతల పిల్లలకే సీట్లు. ఇచ్చారన్నారు. టిడిపి నేతలు.. సిఫారసు చేసిన వారికే. సీట్లు కేటాయిస్తూ.. మంత్రి నారాయణ ప్రజల పట్ల పక్షపాత ధోరణి అవలంభిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా.. ఒక పార్టీ కార్యకర్తల పిల్లలకు మాత్రమే..ఒక ప్రభుత్వ పాఠశాలలో.. సీట్లు కేటాయించడమనేది.. బహుశ్య దేశ చరిత్రలో ఎన్నడు జరగలేదన్నారు. మొత్తం 1063 మంది.. టిడిపి కార్యకర్తల పిల్లలకు విఆర్ మున్సిపల్ స్కూల్లో అడ్మిషన్లు కేటాయించారన్నారు. 264 మంది టిడిపి నేతలు సిఫార్స చేసిన వారికే మంత్రి నారాయణ వి ఆర్ మున్సిపల్ స్కూల్లో సీట్లు కేటాయిం చారన్నారు. వి ఆర్ సిని.. నిబంధనలకు విరుద్ధంగా.. ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా.. జాయింట్ కలెక్టర్.. తన పరిధికి మించి 1000 కోట్ల రూపాయల ఆస్తులను.. మునిసిపల్ శాఖకు ఎలా బదిలీ చేస్తారని ప్రశ్నించారు.

సుబ్బారెడ్డి సేవలు మరువలేనివి..

ప్రజాశక్తి -ఉలవపాడు : మండల టిడిపి నాయకుడిగా, కందుకూరు ఎఎంసి మాజీ డైరెక్టర్ పదవులను అలంకరించి రాజకీయాల్లో అంచెలంచలుగా ఎదిగి అందరివాడిగా గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి మల్లవరపు సుబ్బారెడ్డి. అలాంటి సుబ్బారెడ్డి జులై 26వ తేదీన అకస్మిక మరణం చెందారు. ఆయన దశ దిన కర్మ గురువారం జరగనుంది. ఈ నేపథ్యంలో సుబ్బారెడ్డి మృతి చెందిన సమయంలో కార్యకర్తలు, అభి మానులను దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారు సుబ్బారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించిన ఎంఎల్ఎ ఇంటూరి సుబ్బారెడ్డి కుటుంబానికి టిడిపి అండగాఉంటుందని భరోసానిచ్చారు.

మల్లవరపు సుబ్బారెడ్డి (ఫైల్)

గుడ్లూరు రూరల్లో..

పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని ఏలూరుపాడు పంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఉలవపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు ఈ వారోత్సవాలను నిర్వహించారు. సూపర్వైజర్ కామేశ్వరి తల్లిపాల ప్రాముఖ్య తను వివరించారు. అంగన్వాడి కార్యకర్తలు పి .తిరుపతమ్మ . టీ .మాల కొండమ్మ . బి ప్రసన్న.ఆయా పి .మాధవి. ఆశా వర్కర్. టీ .మౌనిక. ఏ.ఎన్.ఎం. యం .అనిత. ఎం .ఎల్ .హెచ్ .పి. జి .పవన్ కుమార్ ఉన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని పెద్దపవనిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఉలవపాడు సిడిపిఒ మాధవి ఆదేశాల మేరకు ఈ వారోత్సవాలను నిర్వహించారు. .సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ తల్లి పాలను పుట్టిన గంటలో బిడ్డలకు తాపడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో పిసిపిఎన్‌టిడి యాక్టును ఉల్లంఘనకు పాల్పడితే ఎంతటి వారినైనే ఉపేక్షించేంది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ , టిబి అధికారి డాక్టరు ఎస్‌కె ఖాదరవల్లి పేర్కొన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ అధికారుల బృందం నగరంలోని పలు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. జిల్లా టిబి నివారణ సిబ్బంది ,భవ్య సిబ్బంది పాల్గొన్నారు.

రక్త ప్రసరణ వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :నగరానికి చెందిన ప్రముఖ హాస్పిటల్ మెడికవర్ ఆధ్వర్యంలో, మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ జి. రంజిత్ రెడ్డి సూచనల మేరకు జాతీయ వాస్కులర్ సర్జరీ దినోత్సవ సందర్భంగా నగరంలోని గాంధీ బొమ్మ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ కు చెందిన డాక్టర్ సుధీర్, మెడికవర్ హాస్పిటల్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రక్త ప్రసరణవ్యాధులపై అవగాహన ఉండాలన్నారు. చివరగా మెడికవర్ మార్కెటింగ్ హెడ్ సతీష్ మాట్లాడారు.

నివాస గృహాలను తొలగించొద్దు..

తహశీల్దార్‌కు గిరిజనులు వినతి

తహశీల్దాతో చర్చిస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి -సైదాపురం

మండలంలోని చికవోలు గ్రామంలోని గిరిజనులు (ఎరుకుల) సుమారు 70 కుటుంబాలకి 1999వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 307 బి2 సర్వే నెంబర్ లో ఇల్లు పట్టాలు మంజూరు చేసింది.ప్రభుత్వం తరపున ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. 25 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఉన్నఫలంగా నివాసం ఉంటున్న గహాలను తొలగించాలని అధికారులు నోటీసులు జారీ చేయడంతో గిరిజనలు ఆల్ ఇండియా ఎరుకుల హక్కుల సమితి నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఇట్ట వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన బుధవారం సంబంధిత బాధితులతో కలిసి సైదాపురం మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఇట్టా వెంకటేశ్వర్లు, మీడియాతో మాట్లాడుతూ గిరిజనులు 25 ఏళ్ల నుండి ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలంలో ప్రభుత్వం నిర్మించిన నివాస గహాలు లోనే కాపురాలు సాగిస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన కొందరు ఎన్నడూ లేని విధంగా అధికారులు ద్వారా నోటీసులు ఇచ్చి తొలగిస్తారని కొంతమంది వ్యక్తులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. స్థానిక తహసీల్దార్ స్పందించి న్యాయం చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉదతం చేస్తామని తెలిపారు.

కోర్టు ఆదేశాలతోనే..

ఈ విషయం పైన సైదాపురం తహశీల్దార్‌ను సుభద్ర న్ని ప్రజాశక్తి వివరణ కోరగా ఆ గ్రామ పంచాయతీ కి చెందిన పాడి రమణయ్య, పాడి చెంచు ఓబులేసు, హైకోర్టులో పిటిషన్ వేశారని, గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలు చెరువు పోరంబోకు స్థలంలో నివసిస్తున్నారని దాఖలు చేయడంతో హైకోర్టు ఆదేశాలతో నాలుగు వారాల గడువులోపు 315 సర్వే నెంబర్ నుండి 319 సర్వేనెంబర్ వరకు చెరువుకి సంబంధించి ఎంత అయితే ఉందో అంతవరకు నివాస గహాలు, పొలాలు తొలగిస్తున్నట్లు తెలిపారు. ఇదంతా హైకోర్టు ఆదేశాలతోనే జరుగుతుందన్నారు. అయితే తహసిల్దార్ సుభద్ర తెలిపిన సర్వే నెంబర్‌కు స్థానిక గ్రామస్తుల వద్ద ఉన్న సర్వే నెంబర్ కి సంబంధం లేకపోవడం విశేషం.

ప్రజానాట్యమండలి కళా నృత్య ప్రదర్శన

మాట్లాడుతున్న సిపిఐ నాయకుడు పి మాలకొండయ్య

ప్రజాశక్తి-కందుకూరు

వందేళ్ల ఉద్యమ చరిత్ర కలిగిన సిపిఐ 25వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో ఈనెల 20 నుండి 25 వరకు జరుగుతున్న సందర్భంలో ఒంగోలు ప్రజానాట్యమండలి నత్య బందం సిపిఐ 28 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బయలుదేరిన ప్రజానాట్యమండలి నత్య బందం బుధవారం కందుకూరు పట్టణానికి చేరుకుంది. ప్రజానాట్యమలి నత్య బందానికి కందుకూరు సిపిఐ నాయకులు ఘన స్వాగతం పలికారు.కందుకూరు పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్, డిపో సెంటర్ ,ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ వద్ద కాలికి గజ్జలు కట్టి, కోలన్న ఆడుతూ కమ్యూనిస్టు అంటే ఇలా ఉంటారా అన్నట్లు ఈనాటి యువతరానికి తెలియజేస్తూ సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కళా ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి పి. మాలకొండయ్య మాట్లాడారు. దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది అయినా ప్రకాశం జిల్లాలో సిపిఐ రాష్ట్ర మహాసభలు నిర్వహించటం చాలా ఉందన్నారు. 23న ఒంగోలు నగరంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మహాసభలు ఒంగోలు నగరంలో జరుగుతున్న సందర్భంలో విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ నాయకులు ఆనందమోహన్, దుర్గాప్రసాద్, ఉప్పుటూరి మాధవరావు, బాల బ్రహ్మచారి, కోటేశ్వరరావు, హరిబాబు, నరసయ్య, కాకుమారి రవణమ్మ, పులి నాగేశ్వరరావు ఉన్నారు.

'గురుకులం'లో డయేరియా కలకలం..!

పలువురు విద్యార్థులకు అస్వస్థత



చికిత్స పొందుతున్న బాలిక

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని కోడూరు గురుకుల బాలికల పాఠశాలలో ఈ నెల 4న యేరియా వ్యాధి ప్రభలింది. బుధవారం వరకు అటు గురుకులం ప్రిన్సిపాల్ గానీ, ఇటు హెల్త్ సూపర్ వైజర్ మల్లీశ్వరి గానీ ఎటువంటి జాగ్రత్తలు చేపట్టక పో వడంతో కొంతమంది విద్యార్థులకు వాంతులు, విరోచనా లు అవడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ పాఠ శాలలో 600 మంది వరకు విద్యార్థులు చదువుతుండగా వీరిలో కొందరు విద్యార్థులకు డయేరియా వ్యాధి ల క్షణాలు కనబడినప్పటికి ప్రిన్సిపాల్ పట్టించు కో లేదు. దీంతో వారి ఆరోగ్య పరిస్థితి విషమించింది. ఉలిక్కి పడ్డ గురుకులం సిబ్బంది బుధవారం హడా వుడిగా డయేరియా సోకిన విద్యార్థులను నెల్లూరు ప్ర భుత్వ వైద్యశాలకు తరలించారు. కొందరి ఆరోగ్య పరిస్థి తి విషమించడంతో ప్రయివేట్ ఆస్పత్రికి త రలిం చారు. డయేరియా సోకిన వెంటనే ప్రథమ చికిత్స చేసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని, విద్యార్థుల తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఆరోగ్యాలను పరిరక్షిం చాల్సిన హెల్త్ సూప ర్ మల్లీశ్వరి వారిని గాలికి వదిలేసి ప్రిన్సిపాల్ ఎస్తే రమ్మ సేవలో తరిస్తుండడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. పేద బాలికల ఆరో గ్యాలతో చెలగాటమాడి వారి ప్రాణాలకు ప్రమాదం తె చ్చిపెట్టిన గురుకులం ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ, హెల్త్ సూ ప ర్ వైజర్ మల్లీశ్వరిలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సిపిఎం నాయకుల ఆగ్రహం

కోడూరు గురుకుల పాఠశాలలో సు మారు 100 మంది విద్యార్థులు ఫు డ్ పాయిజన్ కావడంపై సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ మండల నాయకులు ఈపూరు లక్ష్మయ్య, మారు బోయిన రాజా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్తేరమ్మను బుధవారం నిలదీశారు. ఇటువంటి ఘటనలు పునరావతం అయితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సీపీఎం ప్రతినిధులు హెచ్చరించారు. ఆటో యూనియన్ కార్యదర్శి ఆరణి గోపి, వెంకన్నపాలెం సిపిఎం యాక్సలరీ శాఖ కార్యదర్శి చింతా రామసుబ్బయ్య, స్రవంత్, ఎల్లి గోపి మండల కమిటీ సభ్యుడు మోచర్ల రాధయ్య, బొచ్చు వెంకటసుబ్బయ్య, ఉన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

సమగ్ర విచారణ చేపట్టాలి: ఎస్‌ఎఫ్‌ఐ

నెల్లూరు :తోటపల్లి గూడూరు మండలం కొత్త కోడూరు వద్ద ఉన్న బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థుల వాంతాలులు, విరోచనాలతో తీవ్ర అస్వస్థకు గురైన ఘటనపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం రాత్రి కొత్తకోడూరు గురుకుల పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు వాంతులు, విరోచనాలు కారణంగా తీవ్రమైన అస్వస్థతకు గురికావడంతో వైద్య చికిత్సల నిమిత్తం జిజిహెచ్‌కి 108 వాహనంలో తరలించారు. ఈ సమచారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ , డివైఎఫ్ఐ నాయకులు సంయుక్తంగా జిజిహెచ్‌ని సందర్శించి వైద్యచికిత్సలు పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వంటి ఘటన చోటు చేసుకోవడం బాధా కరమైనటువంటి విష యమన్నారు. ఈ ఘటనలో దాదాపు 30 మంది పైగా విద్యార్థులు అనారోగ్యానికి ఒకేసారి ఇంతమంది విద్యార్థులు అనారోగ్యానికి గురవడంపై విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు.ఘటనకు కారణమైని ప్రిన్సిపాల్, ఏఎన్ఎంలపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోడేటి.విక్రమ్, వెన్ను నరేంద్ర డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బీ.పి నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ తదితర నాయకులు పాల్గొన్నారు.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 199 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-1, represented by its Legal Officer, **Md.Gouse Mohiuddin,** Being authorized person. ... Disputant.

Versus

1. Mr. **Thiruveedhula Kartheek** and Others ... Opponents.

Notice

To,
Opp-1. Mr. **Thiruveedula Karthik,** S/o **Rama Krishna Prasad,** Occ: Police Constable in Railway GRP RPC-1269, Nellore. R/o Damagunta, Gampalapalem Village, Kodavaluru Mandal, Nellore Dist-524316.
Opp-2. Mr. **Talapala Sarath Kumar,** S/o **Mohan Kumar,** Occ: Tech-3 Southern Railway, Chennai Division. P.F.No. 15212MAS249. R/o D.No. 27-5-282, 2nd Floor, Subba Reddy Street, Thyagaraju Kalyana Mandapam, Balaji Nagar, Nellore City, Nellore Dist-524002.
Opp-4. Mr. **Pydipati Syam Kumar,** S/o **Kondaiah,** Occ: Constable P.C.No.2727, Kondapuram Police Station, R/o D.No.4-156, Kovuru Palle Village, Bogole Mandal, Nellore Dist-524142.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే29-08-2025దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు,
కె.నవకోటి,
బి.రాజ్యలక్ష్మి,
అడ్వకేట్స్
డోర్ నెం.25/3/2, కె.బి.ఆర్. మాల్, 2వ ఫ్లోర్, పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు, నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

నెల్లూరు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P.No.779/2022
O.S.No.53/2016

నల్లపురెడ్డి నరసింహా రెడ్డి – డిక్రీహోల్డర్ / వాది

Vs

ఎద్దుల జయలక్ష్మమ్మ, భర్త లేట్ వెంకట సుబ్బారెడ్డి, జంగాల కండ్రిగ గ్రామం, ముత్తుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
– జడ్జిమెంట్ డెటార్ / ప్రతివాది

పై నంబరున డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తము ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే22-08-2025ది** నాడు పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోగా బహిరంగ వేలము వేయుదురు. కావున ఆసక్తి కలవారు సదరు తేదీనాడు కోర్టు జరుగు సమయంలో వేలం పాల్గొనవచ్చు.

వేలం వేయు ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, ముత్తుకూరు సబ్ రిజిస్ట్రేషన్, ముత్తుకూరు మండలం, జంగాల కండ్రిగ గ్రామం, పిడతపోలూరు పంచాయితీ ఏరియా – జంగాల కండ్రిగ మెట్ట భూమి.

ఐటమ్ నెం.1: పట్టా నెం.211, సర్వే నెం.357, విస్తీర్ణం. Ac.0-97 out of Ac. 06-76 ఇందుకు **హద్దులు : తూర్పు:** యాకసిరి సుబ్బరామిరెడ్డి అదే సర్వే నెంబరు భూమి, **దక్షిణం:** కృష్ణపట్నం నది కాలువ, **పడమర :** ఎద్దుల జయలక్ష్మమ్మ అదే సర్వే నెంబరు భూమి, **ఉత్తరం :** ఎద్దుల జయలక్ష్మమ్మ భూమి, వాకాటి ప్రభాకర్ రెడ్డి భూమి.

DHR. విలువ : రూ.40,00,000/-
మార్కెట్ విలువ : రూ.50,00,000/-
అమీనా విలువ : రూ.58,20,000/-

ఐటమ్ నెం.2: పట్టా నెం.211, సర్వే నెం.357, విస్తీర్ణం. Ac.0-03 out of Ac. 06-76 ఇందుకు **హద్దులు : తూర్పు:** యాకసిరి సుబ్బరామిరెడ్డి అదే సర్వే నెంబరు భూమి, **దక్షిణం:** ఐటెం నెం.1 భూమి, **పడమర :** వాకాటి ప్రభాకర్ రెడ్డి భూమి మరియు **ఉత్తరం :** పోరంబోకు డొంక.

DHR. విలువ : రూ. 90,000/-
మార్కెట్ విలువ : రూ. 50,000/-
అమీనా విలువ : రూ. 1,80,000/-

ఇట్లు
కె.రఘునాథరెడ్డి, అడ్వకేటు,
4వ మెయిన్, రామమూర్తి నగర్, నెల్లూరు – 524003.
సెల్: **99636 52426**



విద్యాసామగ్రి అందజేస్తున్న దృశ్యం

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైఎస్ఆర్ జిల్లా డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడు, డాక్టర్ వింజం దొరసానమ్మ ట్రస్ట్ చైర్మన్ ఎస్వి ప్రజావైద్యశాల అధినేత డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ జన్మదినాన్ని ఆయన అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆది ఆంధ్ర పాఠశాలలో ఆయన అభిమానుల ఆధ్వర్యంలో పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు లక్కు కృష్ణప్రసాద్ విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా లక్కు ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ ప్రణీత్ మహోన్నత వ్యక్తిత్వం, సహాయపడే తత్వం కారణంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారని అన్నారు. విద్యాభివృద్ధిని ప్రోత్సహించడంలో ఆయన ప్రథమస్థానంలో నిలిచారన్నారు. అలాంటి వ్యక్తిత్వం కలిగిన డాక్టర్ ప్రణీత్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగేంద్ర, ఉపాధ్యాయులు మాలకొండయ్య, డాక్టర్ వింజం దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్, రమేష్, పాఠశాల పూర్వ విద్యార్థి వేము శ్రీను, వేము ధీరేంద్ర, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

సొంత ఇంటికి మోక్షమెప్పుడో..

ప్రజాశక్తి - ఉదయగిరి: ప్రభుత్వాలు పాలకులు మారిన గిరిజనుల తలరాతలు జీవితాలు మారని దుస్థితిపై గిరిజనుల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో గిరిజనులతో కలిసి సిపిఎం ఎంపిటీసీ కాకు విజయ, కాకు వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాలు గడుపుతున్న గిరిజనుల తలరాతలు మారడం లేదని ఎందరో నాయకులు అధికారులు వచ్చిన వారి మొరవిని వారికి గూడు కల్పించడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి రోడ్డు పక్కనే ఉన్న స్థలంలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని ఇంతవరకు వారికి ఏటువంటి ప్రభుత్వ ఇండ్ల నిర్మాణం నోచుకోలేదని అలాంటి వారికి ఇప్పటికైనా నాయకులు అధికారులు స్పందించి అడవి జంతువుల నుండి విషసర్పాల నుండి వారిని కాపాడుటకు ఇళ్లను మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కోరారు.

యుద్ధం వద్దు..శాంతియే ముద్దు

ప్రజాశక్తి-కోవూరు: కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో హిరోషిమా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్కె గౌస్ బాషా మాట్లాడుతూ జపాన్ దేశంలోని హిరోషిమా, నాగాసాకి నగరాలపై అమెరికా బాంబులు వేసి ఆ రెండు నగరాలను పూర్తిగా సర్వనాశనం చేసిందన్నారు. యుద్ధాల వల అనేక నష్టాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీహరి మాట్లాడుతూ యుద్ధం వల్ల గుట్టలుగా శవాలే మిగిలి అణుయుద్ధంతో దీనిని దృష్టిలో పెట్టుకొని యుద్ధం వద్దు, శాంతియే ముద్దు అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. బాల కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు షేక్ మస్తాన్, ఏ. కోటయ్య, విజయకుమారి, సాయితేజలు హిరోషిమా, నాగాసాకి దేశ సంబంధించి పలు విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనితీరు మరింత పెంచుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు: మండలంలో ప్రస్తుతం కాలనీల్లో గృహ నిర్మాణాలు జరుగుతున్న లబ్ధిదారులకు మరింత అవగాహన కల్పించి సకాలంలో నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రతి ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంజినీరింగ్ అసిస్టెంట్ వారికి కేటాయించిన ప్రాంతాల్లో ప్రతి గృహ పర్యటించి నిర్మాణాలు మరింత వేగవంతం కావడానికి కావలసిన సకాలంలో పూర్తిచేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారికి పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ దిలీప్‌కుమార్, మండలంలోని అన్ని సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు పంచాయతీ అరుంధతీ యవాడలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మాజీ బోగోలు పంచాయతీ సర్పంచ్, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్, టిడిపి సీనియర్ నాయకులు ప్యాటిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అరుంధతీ యవాడలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయం ముందున్న చేతి బోర్ పంపుసెట్టు పని చేయడం లేదని గ్రామస్తులు తెలపడంతో వెంటనే సంబంధిత పంచాయతీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు మేతుకు వెంకట శేషయ్య (అబ్బులు), బుర్రి వెంకటేశ్వర్లు, దేవరాల తిరుపతి, ఇజ్రాయేల్, బాల్జి, మహిళా నాయకురాలు పార్వతి, టిడిపి నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:: ఆత్మకూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న 4 అంగన్ వాడీ కార్యకర్తలు, 16 అంగన్ వాడీ హెల్పర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడీపీఓ సునీలత తెలిపారు. అంగన్ వాడీ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 5 నుండి 26వ తేదీ సాయంత్రంలోగా అర్హత కలిగిన అభ్యర్థుల ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, జులై 2025 నాటికి 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలలోపు వారు అర్హులన్నారు. స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలని, అవివాహితులు అనర్హులని తెలిపారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలోని అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పి సునీత ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రెండు అంగన్వాడీ కార్యకర్తలు, నాలుగు అంగన్వాడి హెల్పర్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మండలంలోని జమ్మవరం గ్రామపంచాయతీ పరిధిలోని కార్యకర్తల పోస్టు పీహెచ్సీ, పందిపాడు ఓసి అంగన్వాడి కార్యకర్త పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు, అంగన్వాడీ సహాయకుల పోస్టు అనుముసముద్రం 1 బి సి. ఏ, హసనాపురం బీసీ. బి, శ్రీ కొలను 2 పోస్టు ఎస్సీ 2 రిజర్వేషన్ కేటగిరి కి సంబంధించి, అక్కుర్తి బీసీ బి అభ్యర్థికి కేటాయించారు.

మైనింగ్ పనులపై ఆగ్రహం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని జంగం రెడ్డిపల్లి, భాస్కరపురం గ్రామాల పరిసరాల్లో జరుగుతున్న క్వార్ట్జ్ మైనింగ్ కార్యకలాపాలపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 15 రోజులుగా స్థానికులు ధర్నాలు, రాస్తారోకోలు వంటి శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపట్టి, మైనింగ్‌ను తాము వ్యతిరేకమని స్పష్టంగా తెలిపారు. బుధవారం ఎఆర్‌డీనగర్లో భాగంగా గ్రామస్తులు మొదట రామాలయం వద్ద నినాదాలతో కార్యక్రమాన్ని ప్రారంభించి, అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. సుమారు 100 మంది గ్రామస్తులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, ప్రజా హక్కుల గురించి గొంతెత్తారు. అర్జీలను సమర్పించేందుకు వెళ్లిన సమయంలో తహశీల్దార్ సెలవులో ఉండగా, డిప్యూటీ తహశీల్దార్ కోర్టు పనుల నిమిత్తం హాజరుకాలేదు. దీంతో గ్రామస్తులు తీసుకెళ్ళిన అర్జీలను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హర్షద్‌కు అప్పగించారు.



పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు

మర్రిపాడులో

ప్రజాశక్తి-కలిగిరి: మండలంలోని రావులకొల్లు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూసాల వెంగయ నాయుడు గర్భిణులు, బాలింత లకు హెల్త్ క్యాంపు ఏర్పాటుచేయించి వారికి అమూల్యమైన సూచనలు అందించడంతోపాటు బాలా మృతం కిట్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. అదే విధంగా 0-5సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలిగిరి మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాయిలక్ష్మి, ఎంఎల్.హెచ్.పి(యం) రియాజ్ బాషా, ఏ.ఎన్.ఎం. జి.లక్ష్మి ఆశ వర్కర్ జి. సుకీతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాదిరెడ్డి మురళీకృష్ణ, అంగన్వాడీ టీచర్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని అనుమసముద్రం సెక్టార్ రాజవోలు, సచివాలయంలో తల్లిపాల వారోత్సవాలు, అవగాహన సదస్సు కార్యక్రమం సూపర్వైజర్ జి కస్తూరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి కస్తూరి మాట్లాడుతూ ముర్రుపాలు బిడ్డకు శ్రేష్ఠ మన్నారు. మహిళలందరూ ప్రధానంగా గర్భిణులు, బాలింతలు విషయాన్ని గమనించాలని అవగాహన పెంపొందించు కోవాలని వారిలో తగిన చైతన్యం పెంపొందాలని వివరించారు. కార్యక్రమంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు జి. మహేశ్వరి, ఎస్కే. హసీనా, కామాక్షమ్మ, వజ్రమ్మ, వనజ, సుభాషిని, సంపూర్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు: మండల పరిధిలోని ఇందుపూరు దళితవాడ అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.పద్మావతి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడానికి దోహద పడుతుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ ఇందిరమ్మ, సుభాషిణి, విజయకుమార్, కల్పన, సుభాషిణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని బూదవాడ అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వారోత్సవాల్లో సూపర్ వైజర్ నారాయణమ్మ పాల్గొని మాట్లాడుతూ గర్భిణులు ప్రసవించిన తర్వాత గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. 6నెలలు పాటు బిడ్డకు తల్లి పాలు తాగించాలని, దీంతో బిడ్డ కు వ్యాధి నిరోధక శక్తి వస్తుందన్నారు. అంగన్‌ఈవాడీ కేంద్రంలో పాప పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్ ఏ రామసుధ, హెల్పర్ కె దొర సానమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఉదయగిరి: గర్భిణులకు సీమంతాల కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ నల్లిపోగు సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని గండిపాలెం హరిజనవాడ అంగనవాడి స్కూల్లో గర్భిణులకు, బాలింతలకు తల్లిపాలు వారోత్సవం లో భాగంగా సూపర్వైజర్ అనిత అంగనవాడి లీడర్ చాంద్ బేగం స్టాఫ్ నర్స్ శైలజ రాణి, ఎం ఎల్ హెచ్ పి మెర్సీ, సర్పంచ్ జి. కల్పన ఉపసర్పంచ్ భారతి ఈ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొన్నారు. గర్భిణులు, బాలింతలు గ్రామస్తులు గండిపాలెం గ్రామ దత్తత మండల ఉపాధ్యక్షుడు గుండుపల్లి మాలకొండయ్య 15 వేలకు పైగా ఆర్థిక సహాయం, మాజీ ఎంపిటీసీ పాముల రామణయ్య సహయా సహకారంపై అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 12 మంది గర్భిణులకు, బాలింతలకు వచ్చిన అతిథులకు జాకెట్లు పంచారు

విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణవాసులు కావలి కాటన్ స్టోర్ నిర్వహులు ఆలా. శ్రీహరి - లక్ష్మీలు వారి మనవడు చిరంజీవి ఆలా.మేధాన్ష్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం సంయుక్త సేవా సంస్థకు పదివేలరూపాయలు విలువ కల్గిన విద్యా సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో చిరంజీవి మేధాన్ష్ తల్లిదండ్రులు ఆలా.రాజశేఖర్-అమూల్య దంపతులు, పాల్గొన్నారు.

డోలీ మోసిన కావలి ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కావలి.: పట్టణం 10వ వార్డు కసాయివీధికి చెందిన ముస్లిం మత పెద్ద మౌలానా షేక్ గులాం రసూల్ అనారోగ్యంతో అకాల మరణం చెందారన్న విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం వారి భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ

PASSPORT LOST

I, **ARKAT RAJENDRA,** S/o. ARKAT MASILAMANI, Residing at Narayana reddypeta, Nellore Rural, Gudipallipadu, Nellore, SPSR Nellore Dt-524314, AP. I have lost my Passport bearing No. **G5494244**, While I was travelling from Narayanareddypeta to 4th Mile,N.V. Gardens to taking Xerox copies on the way. If anyone found please inform at the above address.

పెళ్లికుమారుడు ఇంటిపై దాడి.. కులం పేరుతో దూషణ..

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం, తెల్లగుంట గ్రామానికి చెందిన బొందు తిరపతి, మంగమ్మ కుమారుడు బొందు వంశీకృష్ణ . సిద్ధన పాలెం గ్రామం యాదవ పాలయానికి చెందిన అన్నంగి మనోహర్, పద్మ కుమార్తె లక్ష్మి ప్రసన్న ఇంటర్ మీడియట్ నుండి ప్రేమలో ఉన్నారు. వంశీకృష్ణ, లక్ష్మీపసన్న ఇరువురి కుటుంబాలలో తెలియకుండా జూలై 30వ తారీఖున కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వివాహ చేసుకొని అనంతరం ఎస్పి ఆఫీసుకు వెళ్లి జిల్లా పోలీస్ అధికారికి ఇరువురి కుటుంబాలతో తమకు ప్రాణ హాని ఉందని ఫిర్యాదు చేశారు. జిల్లా ఉన్నత పోలీస్ అధికారి కేసును దర్గామిట్ట సర్కిల్లోని సి.ఐ పోలీస్ స్టేషన్ కు కేసులు అప్పగించడంతో సిఐ ఇరువురి కుటుంబాల తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చిన వారు ఒప్పుకోకపోవడంతో పోలీసులు సర్దిపెట్టారు. ఇరువురు మేజర్లని వారి జోలికి ఎవరు వెళ్లకూడదని రాతపూర్వకంగా రాపిచ్చుకొని అక్కడి నుంచి పంపించేశారు. రెండవ తారీఖున శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఇంట్లో మగవారు ఎవరు ఉండరు అని తెలుసుకొని అమ్మాయి తెల్లగుంట లోనే ఉంది అన్న సమాచారంతో సిద్ధన పాలెం యాదవ పాళెంకు చెందిన సుమారు 40 మంది యువకులు మద్యం సేవించి కర్రలు, రాడ్లు తీసుకొని తెల్లగుంట హరిజనవాడ లో ఉన్న ఆడవారిపై దౌర్జన్యం చేశారు. వంశీకృష్ణ తల్లిని రాడ్డుతో గాయపరిచారు. అడ్డొచ్చిన మహిళలను కులం పేరుతో దూషిస్తూ ఇళ్లపై పడి ఇష్టానుసారంగా ఇళ్లల్లో ఉన్న వస్తువులను చిన్నా భిన్నం చేసి గ్రామా లోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని గ్రామస్తులు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన కూడా గంట తర్వాత వచ్చారని బిట్రగుంట పోలీస్ స్టేషన్లో సిబ్బంది తక్కువగా ఉన్నట్లుపోలీసులు తెలిపారని అన్నారు.పోలీసులు సకాలంలో వచ్చుంటే గ్రామంలో మహిళలకు రక్షణ దొరికేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికీ వంశీకృష్ణ తల్లిదండ్రులు రాత్రిపూట ఇంట్లో పడుకోవడం లేదని ,ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో తిరిగి వచ్చి మళ్లీ దాడి చేస్తారని భయంతో ఆ గ్రామంలో యువకులు నిద్ర కూడా పోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. బాధ్యులైన ప్రతి ఒక్కరిపై నాన్ బెయిల్ కేసు నమోదు చేయాలని లేని పక్షంలో న్యాయపోరాటం చేపడతామని తెలిపారు.

దాడి చేసిన వారిపై
అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

తెల్లగుంటలో హరిజనవాడలో మహిళలపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ,రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు తాళ్లూరి మాలాద్రి పేర్కొన్నారు. తెల్లగుంట హరిజనవాడలో మహిళలపై జరిగిన దౌర్జన్య కాండకు మద్దతుగా బోగోలు సిపిఎం తరపున రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు లు తాళ్లూరి మల్యాద్రి, బోగోలు సిపిఎం సీనియర్ నాయకులు, రాధాకృష్ణయ్య తెల్లగుంటలో గ్రామస్తులతో బుధవారం మాట్లాడారు.

టైలరింగ్ ద్వారా స్వయం ఉపాధి

ప్రజాశక్తి-కోవూరు గామీణ ప్రాంతంలోని మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని సచివాలయంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా శిబిరాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ పూర్తిగా ఉచితమని, గ్రామీణ ప్రాంత మహిళలు క్రమం తప్పకుండా ఈ కుట్టు శిక్షణకు వచ్చి శిక్షణను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారన్నారు. అటువంటి వారికి త్వరలో కుట్టు మిషన్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. 50 రోజుల పాటు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని తద్వారా ప్రతి మహిళ స్వయం ఉపాధి రంగాల్లో అభివద్ధి పథంలోకి రావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలంరెడ్డి వేణుగోపాలరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సలీమ్, కుట్టు శిక్షణ శిక్షకులున్నారు.

సిడిపిఒగా పుణ్యవతి

ప్రజాశక్తి-ఉదయగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు నూతన సిడిపిఒగా వై. పుణ్యవతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ కృష్ణా జిల్లా మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు లో గ్రేడ్ -1 సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతి పై ఉదయగిరి సిడిపిఒగా బదిలీ అయ్యారన్నారు. అంగన్వాడీ కేంద్రాలు సమయపాలన పాటిస్తూ ప్రభుత్వం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ప్రాజెక్టు పరిధిలోని రెండు అంగన్వాడీ కార్యకర్త,10 హెల్పర్ పోస్టులు భర్తీకి ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 26వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు..

తగిన మోతాదులో చిరు ధాన్యాలు ఉండాలి

ప్రజాశక్తి కోవూరు

మాట్లాడుతున్న డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి

ఆహారంలో తప్పనిసరిగా చిరు ధాన్యాలు తగిన మోతాదులో ఉంటేనే ఆరోగ్యంగా ఉండడం జరుగు తుందని డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం డీఆర్డీఏ కేవీకే సంయుక్త ఆధ్వర్యంలో చిరుధాన్యాల ఆధారిత పోషణ మరియు వంటల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు తప్పక ఉండాలన్నారు. చిరుధాన్యాల్లో బలవర్ధకమైన పోషకాలు ఉన్నాయని, ఇటువంటి వాటిని వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని చిరుధాన్యాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా చిరుధాన్యాల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుందన్నారు. దీని వలన జీర్ణ ప్రక్రియ బాగా ఉంటుందన్నారు. ఈ చిరుధాన్యాల్లో రాగులు, కొర్రలు, వేరుశెనగలు, తదితర వాటిపై ప్రత్యేకమైన దష్టి సారించి వాటి ద్వారా పలు వంటకాలు చేసి పిల్లలకు అందిస్తే వారిలో రోగ నిరోధక శక్తితో పాటు బలవర్ధకమైన ఆహారం వారికి అందుతుందన్నారు. అదేవిధంగా ఈ చిరుధాన్యాల ద్వారా చేపట్టిన పలు పదార్థాలతో స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా వ్యాపారవేత్తలుగా మారేందుకు అవకాశం ఉంటుందని, ఇందుకు డీఆర్డీఏ తగు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. కొర్రలు, అరికెలు, రాగులు, జీడిపప్పు, బాదంపప్పు వంటి వాటిలో బలవర్ధకమైన పౌష్టికాహార పాళ్లు ఉన్నాయన్నారు. దీనిని దష్టిలో పెట్టుకుని చిరుధాన్యాలతో తయారు చేసిన పంటలపై తగు దృష్టి పెట్టాలన్నారు.కార్యక్రమంలో డీఆర్డీఏ ఏపీవో ప్రసాద్, డీపీఎం లైవ్ హుడ్ మధుసూదన్‌రావు, స్త్రీనిధి ఏజీఎం కామాక్షయ్య. ఏపీఎంలు నాగేంద్ర ప్రసాద్, దుర్గా శ్రీనివాస్, సుబ్బరాజులు పలు సూచనలు చేశారు.

అరుణోదయ 44వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కావలి

అరుణోదయా క్లాత్ మార్కెట్ 44వ వార్షికోత్సవ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు. మార్కెట్‌కు విచ్చేసిన ఎమ్మెల్యేకు మార్కెట్ కమిటీ ప్రతినిధులు, వ్యాపారస్తులు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రసాదాన్ని స్వీకరించి వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పోతుగంటి అలేఖ్య, సివిసి సత్యం, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి - ఉదయగిరి

పాఠ శాల రికార్డులను ఎప్పటి కప్పుడు అప్డేటెడ్ గా ఉంచాలని మండల విద్యాశాఖ అధికారులు టి. వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల కృష్ణంపల్లి మెయిన్ పాఠశాలను వారు తనిఖీ చేశారు. కార్యక్ర మంలో గడ్డం వారి పల్లి క్లస్టర్ సము దాయ ప్రధానో పాధ్యాయులు ఏ మాలకొం డయ్య , పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె. వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెండరు ప్రకటన
గ్రామ పంచాయతీ కార్యాలయం - నల్లగొండ్ల

ROC No: 01 / 2025 **తేది: 06-08-2025**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామ పంచాయతి నందు కాంట్రాక్టు పద్ధతిపై మంచినీటి నిర్వహణకు పంప్ ఆపరేటర్ పోస్టు-1 ఒక సం॥ కాల పరిమితి అనగా **తేది: 01-04-2025 నుండి 31-03-2026 వరకు** నిర్వహించుటకు **తేది: 14-08-2025** న **ఉదయం : 11:00 గం॥ల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు** గ్రామ పంచాయతి కార్యాలయం నందు టెండర్లు నిర్వహించబడును. ఆసక్తి కలవారు **రూ.500/-** ధరావత్తు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు పరచవచ్చును. మిగిలిన వివరములకు ఈ క్రింది వారిని సంప్రదించవలెను.

షేక్.సుల్తాన్ షరీఫ్ బాషా, పంచాయతి కార్యదర్శి
నల్లగొండ్ల గ్రామ పంచాయతి, వింజమూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 220 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-1, represented by its Legal Officer, **Md.Gouse Mohiuddin,** Being authorized person. ... Disputant.

Versus

1. Mr. **Kande China Malyadri** and Others ... Opponents.

Notice

To,
Opp-1. Mr. **Kande China Malyadri,** S/o **K.Balaiah,** Occ: Associate (Cust. Support & Sales) S.B.I. Main Branch, Nellore. R/o D.No. 1st Lane, Sneha Nagar, Vanm Thopu Centre, Nellore City, Nellore Dist-524004.
Opp-2. Mr. **Pala Karthik,** S/o **S.Radha Krishnaiah,** Occ: Associate (Cust. Support & Sales) S.B.I. Main Branch, Nellore. R/o D.No. 27/1/577, 14th Cross Road, Balaji Nagar, Nellore City, Nellore Dist-524002.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే29-08-2025**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు,
కె.నవకోటి,
బి.రాజ్యలక్ష్మి,
అడ్వకేట్స్
డోర్ నెం.25/3/2, కె.బి.ఆర్. మాల్, 2వ ఫ్లోర్, పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు, నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

In the Court of the Principal District Judge : Nellore
E.P.No. 192 / 2025
ARB CASE No : ARC/FSBFL/1387/2022

M/s. **FIVE STAR BUSINESS FINANCE LIMITED,** Represented at present by Authorized Signatory **Yerramsetty Shyam Prasad,** Regional Legal Manager - D.Hr./Claimant

Vs

1. Gurram Bhuvaneshwari and another - J.Drs / Respondents

Notice

To,
JDR-1. **Gurram Bhuvaneshwari,** W/o **Koteswara Rao,**
JDR-2. **Gurram Koteswara Rao,** S/o **Gurram Satyam,** J.Drs 1 & 2 are Residents of Thallapudi, Muthukur (M), Nellore-524346.

పై నెంబరున డిక్రీ హోల్డరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్స్ తాలూకూ స్థిరాస్తిని జప్తు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21 రూల్ 54 (1ఎ) నోటీసు నిమిత్తము **తే12-08-2025**దికి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సిహెచ్.సుభాషిణి, బి.ఎస్‌సి., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of the Honarble 1st Addl. Senior Civil Judge : Nellore
I.P.No. 8/2025

Yendepalli Prasad - Petitioner

Vs

1. Polipalli Ranga
2. Boyalla Adeiah
3. The Bajaj Finance Branch Manager
4. HDFC Branch Manager
5. ICICI Branch Manager
6. HDFC Credit Card Manager
7. ICICI Branch Manager

- Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో డెటార్ I.P. దాఖలు చేసియున్నందున, సదరు I.P. విషయమై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తేది:25-08-2025** న **ఉదయం 10.30 గంటలకు** పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

ఎన్.వెంకయ్య, బి.ఎల్.,
జె.మల్లిక, ఎల్.ఎల్.బి., ఎల్.ఎల్.ఎం.,
పిటిషనరు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 7 of 2023

Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-1, represented by its Legal Officer, **Md.Gouse Mohiuddin,** Being authorized person. ... Disputant.

Versus

1. Mr. **Thiruveedhula Kartheek** and Others ... Opponents.

Notice

To,
Opp-4. Mr. **Ketha Sreenu,** S/o **Koteswara Rao,** Occ: Police Constable AR-1493 RPAR Gunthakal, R/o D.No.25-1-1560, 1st Street, Near Z.P. High School, Sanjay Gandhi Nagar, Nellore City, Nellore Dist-524004.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే29-08-2025**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.సురేష్ బాబు,
కె.నవకోటి,
బి.రాజ్యలక్ష్మి,
అడ్వకేట్స్
డోర్ నెం.25/3/2, కె.బి.ఆర్. మాల్, 2వ ఫ్లోర్, పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు, నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

In the Court of the III Addl. Junior Civil Judge : Nellore.
O.S.No. 12 / 2025

State Bank of India, Allipuram Branch, Nellore, Rep. by its **Branch Manager.** - Plaintiff

Vs

Kavitha Kothapati - Defendant

Notice

To,
Kavitha Kothapati
W/o **K.Ramasubbaiah,** residing at Sai Balaji Gardens, Kalivelapalem Road, Dhanalakshmipuram, Opp: Narayana Jr. College, Gundlapalem, Nellore, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే04-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal District Judge : Nellore
E.P.No. 189 / 2025
ARB CASE No : ARC/FSBFL/1111

M/s. **FIVE STAR BUSINESS FINANCE LIMITED,** Represented at present by Authorized Signatory **Yerramsetty Shyam Prasad,** Regional Legal Manager - D.Hr./Claimant

Vs

1. Kalyanam Minakshamma and another - J.Drs / Respondents

Notice

To,
JDR-1. **Kalyanam Minakshamma,** W/o **Sreenivasulu,**
JDR-2. **Kalyanam Sreenivasulu,** S/o **Subramanyam,**
J.Drs 1 & 2 are Residents of Pallipadu Village, Indukurpeta, Nellore -524314.

పై నెంబరున డిక్రీ హోల్డరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్స్ తాలూకూ స్థిరాస్తిని జప్తు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21 రూల్ 54 (1ఎ) నోటీసు నిమిత్తము **తే11-08-2025**దికి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సిహెచ్.సుభాషిణి, బి.ఎస్‌సి., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.